www.eenadupratibha.net

# బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (తెలంగాణ)

## సంగ్రహణాత్మక మూల్యాంకనం – II

### పదోతరగతి తెలుగు నమూనా ప్రశ్నపత్రం

### పేపర్ – II

**సమయం: 2 గం.45 ని.** | **పార్టు – A & B** | **గరిష్ఠ మార్కులు: 40**

**సూచన:** మీకు ఇచ్చిన **2** గంటల **45** నిమిషాల్లో మొదటి **15** నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా **2.30** గంటల సమయం జవాబులు రాయడానికి కేటాయించారు.

**సమయం: 2 గంటలు** | **పార్టు – A** | **మార్కులు: 30**

**I.** అవగాహన – ప్రతిస్పందన (చదవడం – అవగాహన చేసుకోవడం) **20 మార్కులు**

**అ)** కింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **5 × 1 = 5**

ఆకాశంలోనే నిలిచి శ్రీరాముడిని శరణుకోరాడు విభీషణుడు. అనుగ్రహించాడు దాశరథి. విభీషణుడు శ్రీరాముడి పాదాలపై వాలాడు. రావణుడి విషయాలన్నీ సంక్షిప్తంగా చెప్పాడు. శ్రీరాముడు విభీషణుడితో 'నేను రావణుడి బంధుమిత్ర సమేతంగా హతమార్చి నిన్ను రాజును చేస్తా' అని తమ్ముళ్ల మీద ఒట్టేసి చెప్పాడు. ఈ పనిలో తాను యథాశక్తి సహాయపడగలనని విభీషణుడు మాట ఇచ్చాడు. రాముడు విభీషణుడిని ఆలింగనం చేసుకున్నాడు. లక్ష్మణుడితో వెంటనే సముద్ర జలం తెచ్చి లంకారాజుగా విభీషణుడిని పట్టాభిషిక్తుడ్ని చేయమన్నాడు. శ్రీరాముడి ఆజ్ఞ వెంటనే ఆచరణ రూపం దాల్చింది. అందరూ ఆనందాన్ని ప్రకటించారు.

1. ఆకాశంలో నిలిచింది
2. దాశరథి అంటే ఎవరు?
3. యథాశక్తి అంటే ఏమిటి?
4. శ్రీరాముడి ఆజ్ఞ ఏమిటి?
5. పై పేరాకు తగిన శీర్షికను రాయండి.

**ఆ)** కింది పేరాను చదివి పట్టికలో సరైన పదాలను రాయండి. **5 × 1 = 5**

మేడారం కోయరాజులు కాకతీయ రాజులకు సామంతులుగా ఉన్నారు. మేడారం పరగణాన్ని మేడరాజు పరిపాలించేవాడు. మేడ రాజు తన కూతురు సమ్మక్కకు మేనల్లుడైన పగిడిద్దరాజుతో పెళ్లి జరిపించాడు. వీరి సంతానం సారలమ్మ, నాగులమ్మ, జంపన్న. అధిక కరవు వల్ల పగిడిద్దరాజు కాకతీయరాజైన ప్రతాపరుద్రుడికి కప్పం చెల్లించక పోవడం వల్ల యుద్ధం మొదలైంది. సంపెంగవాగు వద్ద కాకతీయ సైన్యాన్ని ఎదుర్కొన్న నాగులమ్మ, సారలమ్మ, గోవిందరాజు వీరమరణం పొందారు. జంపన్న సంపెంగ వాగులో పడి మృతి చెందాడు. ఇది విన్న సమ్మక్క పరాశక్తిగా విజృంభించింది.

| | | |
|---|---|---|
| **6.** | మేడారం రాజులు | |
| **7.** | | మేడరాజు మేనల్లుడు |
| **8.** | సమ్మక్క–సారలమ్మల సంబంధం | |
| **9.** | | కప్పం చెల్లించక పోవడానికి కారణం |
| **10.** | జంపన్న పడి మృతిచెందింది. | |

www.eenadupratibha.net

ఇ) **కిందివాటిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.** **1 × 5 = 5**

**11.** నిరయంబైన, నిబంధమైన.... ధ్రీవర్యా! వేయేటికిన్

**(లేదా)**

పొత్తంబై కడునేర్పుతో... శ్రీలొంకరామేశ్వరా!

ఈ) **కింది పద్యాన్ని చదివి తప్పొప్పులను గుర్తించండి.** **5 × 1 = 5**

ఏఱకుమీ కసుగాయలు

దూఱకుమీ బంధుజనుల దోషము సుమ్మీ

పాఱకుమీ రణమందున

మీఱకుమీ గురువులాజ్ఞ మేదిని సుమతీ.

**12.** కసుగాయలను కోసుకొనుటకు ఎంచుకోవాలి ( )

**13.** బంధువులను దూషించకూడదు ( )

**14.** యుద్ధభూమి నుంచి పారిపోకూడదు ( )

**15.** గురువుల ఆజ్ఞను పాటించాలి ( )

**16.** దోషాలు చేయడం మంచిది ( )

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత **10 మార్కులు**

**కిందివాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 × 5 = 10**

**17.** దానగుణ గొప్పదనాన్ని తెలియజేసే విధంగా బలిచక్రవర్తి ఏకపాత్రాభినయానికి మాటలు రాయండి.

**18.** మూఢనమ్మకాలు తొలిగేలా ప్రజలను చైతన్యపరిచే కరపత్రం తయారు చేయండి.

**19.** శతక పద్యాల ఆధారంగా వచన కవిత రాయండి.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు **పార్టు – B** మార్కులు: 10

**III. భాషాంశాలు (వ్యాకరణం)** $20 \times \frac{1}{2} = 10$

అ) కింది ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి.

**1.** పరార్థుల్ ఏ సంధి పదం? ( )

అ) సవర్ణదీర్ఘ సంధి ఆ) ఉత్వ సంధి ఇ) గుణ సంధి ఈ) వృద్ధి సంధి

**2.** మన చూపులు ఏ సమాస పదం? ( )

అ) చతుర్థీ తత్పురుష సమాసం ఆ) షష్ఠీ తత్పురుష సమాసం

ఇ) సప్తమీ తత్పురుష సమాసం ఈ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

**3.** ఆరు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలు వరుసగా వచ్చే పద్యం ( )

అ) తేటగీతి ఆ) ఆటవెలది ఇ) సీసం ఈ) చంపకమాల

**4.** గొడుగు పాగల గిలకలు గులకరింప – ఈ పాదంలోని అలంకారం ( )

అ) ఛేకానుప్రాస ఆ) వృత్యాను ప్రాస ఇ) లాటానుప్రాస ఈ) అతిశయోక్తి

**5.** పార్వతీదేవి మునులందరికీ భిక్ష పెట్టింది. ఈ వాక్యాన్ని కర్మణి వాక్యంగా మారిస్తే. ( )

అ) మునులందరికీ భిక్షను పార్వతీదేవి పెట్టింది.

ఆ) పార్వతీదేవిచే మునులందరికీ భిక్ష పెట్టబడలేదు.

ఇ) భిక్షను పార్వతీదేవి మునులందరికీ పెట్టలేదు.

ఈ) పార్వతీదేవిచే మునులందరికీ భిక్ష పెట్టబడింది.

**6.** హరికృష్ణ పుస్తకం తెరిచాడు. హరికృష్ణ నిద్రపోయాడు. దీన్ని సంశ్లిష్ట వాక్యంగా మారిస్తే ( )

అ) హరికృష్ణ పుస్తకం తెరిచాడు, నిద్రపోయాడు.

ఆ) హరికృష్ణ పుస్తకం తెరిచి నిద్రపోయాడు.

ఇ) హరికృష్ణ నిద్రపోయాడు. హరికృష్ణ పుస్తకం తెరిచాడు.

ఈ) హరికృష్ణ పుస్తకం తెరిచాడు మరియు నిద్రపోయాడు.

**7.** సత్య + ఉక్తి కలిపి రాస్తే ( )

అ) సత్యాక్తి ఆ) సత్యోక్తి ఇ) సత్యూక్తి ఈ) సత్తూక్తి

**8.** బహువ్రీహి సమాసానికి సంబంధించిన పదం ( )

అ) మచ్చకంటి ఆ) తెలంగాణ భాష

ఇ) ఆది హిందూ మహాసభ ఈ) గోలకొండ పత్రిక

**9.** <u>కల్లనైన</u> సత్యంబు బలుకునొల్లనివాడు. గీత గీసిన పదం ఏ గణం? ( )

అ) ర ఆ) భ ఇ) స ఈ) మ

**10.** కిందివాటిలో త్రికసంధి పదాన్ని గుర్తించండి. ( )

అ) అసురోత్తమ ఆ) మూడు కాళ్లు

ఇ) అయ్యవసరంబు ఈ) కురిసినట్లు

**11.** విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించే అలంకారం ( )

అ) అతిశయోక్తి ఆ) స్వభావోక్తి ఇ) ఛేకానుప్రాస ఈ) శ్లేష

www.eenadupratibha.net

**12.** ముఖ్యమంత్రి – విగ్రహ వాక్యం గుర్తించండి. ( )

అ) ముఖ్య యొక్క మంత్రి ఆ) ముఖ్యమైన మంత్రి

ఇ) ముఖ్య వల్ల మంత్రి ఈ) ముఖ్య చేత మంత్రి

**13.** 'నాకు చదువంటే ప్రాణం' అని ప్రణయ అన్నది – పరోక్ష కథనంలోకి మారిస్తే ( )

అ) నాకు చదువంటే ప్రాణమని ప్రణయ అన్నది.

ఆ) 'తనకు చదువంటే ప్రాణం' అని ప్రణయ అన్నది.

ఇ) తనకు చదువంటే ప్రాణమని ప్రణయ అన్నది.

ఈ) ప్రణయ 'నాకు చదువంటే ప్రాణం' అని అన్నది.

**14.** నాడు నేడును తెలంగాణ మోడలేదు – ఇది ఏ పద్యపాదం? ( )

అ) ఉత్పలమాల ఆ) చంపకమాల ఇ) తేటగీతి ఈ) ఆటవెలది

**15.** చదువుల పుప్పొడి – విగ్రహ వాక్యాన్ని గుర్తించండి. ( )

అ) చదువుల యొక్క పుప్పొడి ఆ) చదువులనెడి పుప్పొడి

ఇ) చదువుల వల్ల పుప్పొడి ఈ) చదువైన పుప్పొడి

**16.** పట్టపగలు – విడదీస్తే ( )

అ) పట్ట + పగలు ఆ) పగలు + పగలు ఇ) పట్ట + పట్ట ఈ) పట్టలు + పగలు

**17.** కిందివాటిలో ఉపమాలంకారాన్ని గుర్తించండి. ( )

అ) భేరికా డాండ డడాండ డాండ నినదంబుల జాండము

ఆ) రాలే చదువుల పుప్పొడి

ఇ) ఏక సిస్తుగ పాదరసం వొల్కవోసినట్లు ఈ చెర్వు వెన్నెలకు మెరుస్తుంది.

ఈ) వీరు వీరులు పరార్థుల్

**18.** తెలంగాణ ప్రజలు బుద్ధిబలం గలవారు. తెలంగాణ ప్రజలు కష్టించే తత్వం గలవారు– దీన్ని సంయుక్త వాక్యంగా మారిస్తే( )

అ) తెలంగాణ ప్రజలు బుద్ధిబలం గలవారు, తెలంగాణ ప్రజలు కష్టించే తత్వం గలవారు.

ఆ) తెలంగాణ ప్రజలు బుద్ధిబలం మరియు కష్టించే తత్వం గలవారు

ఇ) తెలంగాణ ప్రజలు కష్టించే తత్వం, తెలంగాణ ప్రజలు బుద్ధిబలం గలవారు

ఈ) తెలంగాణ ప్రజలు బుద్ధిబలం గలవారు కానీ కష్టించే తత్వం గలవారు

**19.** రూపక అలంకారంలో ప్రధానమైంది. ( )

అ) ఊహ ఆ) పోలిక

ఇ) ఎక్కువ చేసి చెప్పడం ఈ) భేదం ఉన్నా లేనట్లు చెప్పడం

**20.** శార్దూలంలో యతి స్థానం ( )

అ) 10 ఆ) 11 ఇ) 13 ఈ) 14

# సమాధానాలు

## పార్టు – A

**I. అవగాహన – ప్రతిస్పందన**

**అ) కింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

ఆకాశంలోనే నిలిచి శ్రీరాముడిని శరణుకోరాడు విభీషణుడు. అనుగ్రహించాడు దాశరథి. విభీషణుడు శ్రీరాముడి పాదాలపై వాలాడు. రావణుడి విషయాలన్నీ సంక్షిప్తంగా చెప్పాడు. శ్రీరాముడు విభీషణుడితో 'నేను రావణుడి బంధుమిత్ర సమేతంగా హతమార్చి నిన్ను రాజును చేస్తా' అని తమ్ముళ్ల మీద ఒట్టేసి చెప్పాడు. ఈ పనిలో తాను యథాశక్తి సహాయపడగలనని విభీషణుడు మాట ఇచ్చాడు. రాముడు విభీషణుడిని ఆలింగనం చేసుకున్నాడు. లక్ష్మణుడితో వెంటనే సముద్ర జలం తెచ్చి చలంకారాజుగా విభీషణుడిని పట్టాభిషిక్తుడ్ని చేయమన్నాడు. శ్రీరాముడి ఆజ్ఞ వెంటనే ఆచరణ రూపం దాల్చింది. అందరూ ఆనందాన్ని ప్రకటించారు.

**1. ఆకాశంలో నిలిచింది**

జ: ఆకాశంలో నిలిచింది విభీషణుడు.

**2. దాశరథి అంటే ఎవరు?**

జ: దాశరథి అంటే శ్రీరాముడు.

**3. యథాశక్తి అంటే ఏమిటి?**

జ: యథాశక్తి అంటే శక్తి ఉన్నంత వరకు అని అర్థం.

**4. శ్రీరాముడి ఆజ్ఞ ఏమిటి?**

జ: శ్రీరాముడు లక్ష్మణుడిని సముద్ర జలం తెచ్చి లంకా రాజుగా విభీషణుడిని పట్టాభిషిక్తుడిని చేయమని ఆజ్ఞాపించాడు.

**5. పై పేరాకు తగిన శీర్షికను రాయండి.**

జ: శ్రీరామ విభీషణ మైత్రి.

**ఆ) కింది పేరాను చదివి పట్టికలో సరైన పదాలను రాయండి.**

మేడారం కోయరాజులు కాకతీయ రాజులకు సామంతులుగా ఉన్నారు. మేడారం పరగణాన్ని మేడరాజు పరిపాలించేవాడు. మేడ రాజు తన కూతురు సమ్మక్కకు మేనల్లుడైన పగిడిద్దరాజుతో పెళ్లి జరిపించాడు. వీరి సంతానం సారలమ్మ, నాగులమ్మ, జంపన్న. అధిక కరవు వల్ల పగిడిద్దరాజు కాకతీయరాజైన ప్రతాపరుద్రుడికి కప్పం చెల్లించకపోవడం వల్ల యుద్ధం మొదలైంది. సంపెంగవాగు వద్ద కాకతీయ సైన్యాన్ని ఎదుర్కొన్న నాగులమ్మ, సారలమ్మ, గోవిందరాజు వీరమరణం పొందారు. జంపన్న సంపెంగ వాగులో పడి మృతి చెందాడు. ఇది విన్న సమ్మక్క పరాశక్తిగా విజృంభించింది.

| | | |
|---|---|---|
| 6. | మేడారం రాజులు | |
| 7. | | మేడరాజు మేనల్లుడు |
| 8. | సమ్మక్క–సారలమ్మల సంబంధం | |
| 9. | | కప్పం చెల్లించక పోవడానికి కారణం |
| 10. | జంపన్న పడి మృతి చెందింది. | |

జ:

| | | |
|---|---|---|
| 6. | మేడారం రాజులు | కాకతీయ రాజుల సామంతులు |
| 7. | పగిడిద్ద రాజు | మేడరాజు మేనల్లుడు |
| 8. | సమ్మక్క–సారలమ్మల సంబంధం | తల్లీకూతురు |
| 9. | అధిక కరవు | కప్పం చెల్లించలేకపోవడానికి కారణం |
| 10. | జంపన్న పడి మృతి చెందింది | సంపెంగ వాగు |

**ఇ) కిందివాటిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.**

**11. నిరయంబైన, నిబంధమైన.... ధీవర్య! వేయేటికిన్**

జ: నిరయంబైన, నిబంధమైన ధరణీ నిర్మూలనంబైన దు

ర్మరణం బైన గులాంతమైన నిజమున్ రానిమ్ము, కానిమ్ము పో

వారుడైనన్, హరియైన, నీరజభవుం డభ్యాగతుండైన నౌ

దిరుగన్ నేరదు నాదు జిహ్వ వినుమా! ధీవర్య! వేయేటికిన్

భావం: ఓ పండితోత్తమా! నాకు నరకం కలిగినా, బంధనాలు చుట్టుముట్టినా, ఈ భూమి అంతమైనా, ఘోర మరణం వచ్చినా, నా కులం అంతా నశించినా ఏది ఏమైనా వచ్చినవాడు శివుడు, విష్ణువు, బ్రహ్మ ఎవరైనాసరే నా నాలుక వెనుదిరగదు.

**(లేదా)**

**ప్ర. పొత్తంబై కడునేర్పుతో... శ్రీలొంకరామేశ్వరా!**

జ: పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు, సం

విత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వా

యత్తంబైన కృపాణమై యరుల నాహరించు మిత్రుండు, ప్రో

చ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీ లొంకరామేశ్వరా!

భావం: ఓ శ్రీ లొంకరామేశ్వరా మిత్రుడైన వాడు పుస్తకంలా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్య సఫలతలో విలువైన ధనంలా వెలుగొందుతాడు. సొంతమైన కత్తిలా శత్రువుల నాశనానికి సహాయపడతాడు. నిండు మనసుతో సుఖాన్ని ఇస్తాడు.

**ఈ) కింది పద్యాన్ని చదివి తప్పొప్పులను గుర్తించండి.**

అ. ఏఱకుమీ కసుగాయలు

దూఱకుమీ బంధుజనుల దోషము సుమ్మీ

పాఱకుమీ రణమందున

మీఱకుమీ గురువులాజ్ఞ మేదిని సుమతీ!

12. కసుగాయలను కోసుకునేందుకు ఎంచుకోవాలి ( ✗ )

13. బంధువులను దూషించకూడదు ( ✓ )

14. యుద్ధభూమి నుంచి పారిపోకూడదు ( ✓ )

15. గురువుల ఆజ్ఞను పాటించాలి ( ✓ )

16. దోషాలు చేయడం మంచిది ( ✗ )

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**17. దానగుణం గొప్పదనాన్ని తెలియజేసే విధంగా బలిచక్రవర్తి ఏకపాత్రాభినయానికి మాటలు రాయండి.**

జ: **దాన గుణం గొప్పదనాన్ని తెలియజేసే బలిచక్రవర్తి ఏకపాత్రాభినయానికి మాటలు**

ఈ లోకంలో అతిగొప్ప గుణం దానగుణం. ఈ భూమి మీద జన్మించిన ప్రతి ఒక్కరూ తన జీవిత కాలంలో అనేక దానాలు చేయాలి. ఈ దానగుణం వల్ల ఇతరుల కష్టాలను తీర్చినవాళ్లం అవుతాం. ఒకరు కష్టాల్లో ఉన్నప్పుడు చూస్తూ ఉండటం మంచిదికాదు. దానం చేస్తే సమాజంలో గౌరవం పెరుగుతుంది. అందరి ఆదరాభిమానాన్ని చూరగొంటారు. ఆనాటి కాలంలో గొప్పదాతగా లోకంలో శిబిచక్రవర్తి కీర్తి పొందిన విషయాన్ని గుర్తుంచుకోండి. ఎంత గొప్పగా బతికినా, ఎన్ని సుఖాలను

www.eenadupratibha.net

అనుభవించినా కాలగర్భంలో కలిసిపోవాల్సిన వారమే. దానం చేసే గుణం ఉంటే మనల్ని అందరూ తరతరాలుగా గుర్తుంచుకుంటారు. పేదవారందరి ముఖాల్లో ఆనందాన్ని చూడాలంటే దానగుణం అలవర్చుకోండి. దానగుణం మహోన్నతమైన గుణం అని తెలుసుకోండి.

**18. మూఢనమ్మకాలు తొలిగేలా ప్రజలను చైతన్యపరిచే కరపత్రం తయారు చేయండి.**

జ: **మూఢ నమ్మకాలు - వదిలించుకుందాం**

ఆనాటి కాలం నుంచి సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయి మూఢనమ్మకాలు. అనేక రకాల నమ్మకాలతో అభివృద్ధిలో వెనుకబడుతున్నాం. మన ఎదుగుదలకు ఆటంకాలుగా ఉన్న మూఢనమ్మకాలను గుర్తించండి. వాటివల్ల జరుగుతున్న నష్టాలను అంచనా వేయండి. వెనుకబాటు తనం నుంచి బయటపడి అభ్యున్నత పథంవైపు ఆలోచించండి. సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలు మనల్ని కుంగదీసి ఎదగనీయకుండా చేస్తాయి. అవి మనుషుల మధ్య తగాధాలను సృష్టించి దూరాన్ని పెంచుతాయి. సహాయ సహకారాలు లేకుండా చేస్తాయి. సమయాన్ని వృథా చేస్తాయి.

మూఢనమ్మకాలు మనం అనుకున్న లక్ష్యాలను తగిన తీరులో సాధించకుండా అడ్డుకట్టలుగా నిలుస్తాయి. సమాజ అభివృద్ధికి ఆటంకాలుగా ఉంటాయి. ఇప్పటికైనా వాటి పర్యవసానాలను గ్రహించి మసులుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లో మూఢనమ్మకాలు లేని మనుషులుగా మారితే తప్ప ఉన్నత స్థితిని చేరుకోలేం. నిత్యజీవితం సుఖప్రదంగా, దిగ్విజయంగా సాగాలంటే మనల్ని పట్టి పీడిస్తున్న మూఢనమ్మకాలపై తిరుగుబాటు చేసి, వాటిని త్యజించాలి.

**19. శతక పద్యాల ఆధారంగా వచన కవిత రాయండి.**

జ: సత్యం, దయ, ఏకనిష్ఠత కలిగిన జీవితం

ప్రీతికరమైన ఈశ్వర నందనమయం

ఉత్తమ గుణాలను కలిగిన వ్యక్తిత్వం

సిరిలేకున్నా వెలుగొందే అపూర్వతత్వం

నిందించకుండా భిక్షాన్ని త్యజించకుండా వంచించకుండా నిలిచినవారు

పుణ్యఫలాలు పొందే నిండైనవారు

త్యాగంతో నిండిన దీక్ష, ఎనలేని దేశభక్తి

ఎల్లవేళలా నింపును కీర్తి

పుస్తకమైన మంచి బోధించు మిత్రుడు

కార్యంలో నీడై, కష్టంలో తోడై నిలిచే సఖుడు

చెడుగుణాల కలయికల మనిషి

ఇలపై నిలిచిన రాక్షసి

చెడును త్యజించు

మంచిని నిలుపు

**పార్టు – B సమాధానాలు**

**1–అ; 2–ఆ; 3–ఇ; 4–ఆ; 5–ఈ; 6–ఆ; 7–ఆ; 8–అ; 9–ఇ; 10–ఇ; 11–ఆ; 12–ఆ; 13–ఇ; 14–ఇ; 15–ఆ; 16–ఆ; 17–ఇ; 18–ఆ; 19–ఈ; 20–ఇ.**

**రచయిత: జి. అంజాగౌడ్**